September 2018 సెప్టెంబర్ 2018

Rights without duties
make anarchy
Duties without rights
make slavery

- Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

Eternal Vigilance is the price of liberty - Jawaharlal Nehru

## "సొసైటీ లాభాల ఫలాలు సభ్యులకు చేరాలన్నదే యూనియన్ ఆశయం"

- కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మ



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ హైదరాబాద్ 45వ వార్షిక సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 16, 2018న కాచిగూడ పటేల్ ఘనశ్యాం దాస్ భవన్, హైదరాబాద్‌లో సొసైటీ అధ్యక్షులు కా॥ప్రకాష్ అద్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి. అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ గౌరవ అతిథిగా, ఫెడరేషన్ అధ్యక్షులు, మన సర్కిల్ జనరల్ సెక్రటరీ, కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెడ్ క్వార్టర్స్ ఉపాధ్యక్షులు కా॥కె.ఎస్.రవీంద్రనాథ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కా॥ఆర్.శ్రీరామ్, కా॥కె.శ్రీనివాసశర్మ, కా॥ఆర్.నరేంద్రకుమార్, ట్రెజరర్ కా॥కె.ఎస్.శాండిల్య, హైదరాబాద్ మాడ్యూలు డి.జి.ఎస్. కా.ఎమ్.జనార్థనాచారి, సికింద్రాబాద్ మాడ్యూలు డి.జి.ఎస్ కా॥సంజయ్‌సింగ్ చౌహాన్, నిజామాబాద్ మాడ్యూలు ఉపాధ్యక్షులు కా॥ఖాలేషా, సొసైటీ అధ్యక్షులు కా॥బి.ప్రకాష్ మరియు సొసైటీ పాలకవర్గం వేదిక నలంకరించారు.

మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ క్రెడిట్ సొసైటీ తన సభ్యుల పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు, ఇల్లు కట్టుకోవటం మొదలగు ఏ కుటుంబ అవసరాలకైనా సభ్యులకు భరోసా ఇస్తోందన్నారు. క్రెడిట్ సొసైటీ ద్వారా లబ్ధి పొందిన వారిలో తానూ ఒకరినని గర్వంగా ప్రకటించారు. బ్యాంక్‌లో క్రొత్తతరం ఉద్యోగులు కూడా వెంటనే క్రెడిట్ సొసైటీలో సభ్యులు కావాలని, అందుకు నాయకులు వారికి సరైన అవగాహన కల్పించి అమలయ్యేలా చూడాలన్నారు.

మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ఈ సొసైటీ జనరల్ బాడీ సమావేశాన్ని అంచనాలకు మించి విజయవంతం చేసిన క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, సభ్యులను అభినందించారు. ఈ సమావేశం కేవలం సభ్యులకు మాత్రమే కాదని, స్టేట్ బ్యాంక్ క్లరికల్, సబార్డినేట్ ఉద్యోగులందరూ భాగస్వాములవ్వాలని, తాను ఏదైతే కోరుకున్నానో అది ఈ రోజు అమలైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్‌బిఐ స్టాఫ్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ, హైదరాబాద్ అన్ని క్రెడిట్ సొసైటీల కన్నా ఉన్నత స్థాయిలో నిలిచి సభ్యులకు సేవ లందింస్తోందన్నారు. తగిన సూచనలు, సలహాల ద్వారా



ఎప్పుడూ ఆనందంగా ఉండేవాళ్ళు విజేతలుగా నిలుస్తారు.




ఎప్పటికప్పుడు సొసైటీ సభ్యులకు మరింత లబ్ధి చేకూర్చాలన్నదే తమ ఆశయమన్నారు. అది కీ॥శే॥ కా॥తారకనాథ్ గారి కల అని, దానిని మనందరం కలిసి నిజం చేయగలగటమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు.

"బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు, ఆఫీసర్లు మే 30, 31వ తేదీలలో రెండు రోజుల సమ్మె తరువాత ఐబిఎ తన ఆఫర్‌ను 2% నుండి 6%కి పెంచడం జరిగింది. మనం అనుకున్న విధంగా వేతన ఒప్పందం జరగాలంటే మనందరం మరింత ఐక్యతతో యుఎఫ్‌బియు అజెండాను మనసా వాచా అనుసరిస్తూ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయవలసి ఉంటుంది. ఐబిఎ వైఖరి మారేంతవరకు ఎటువంటి త్యాగాలకైనా, పోరాటాలకైనా మన యూనియన్ సభ్యులు ముందుంటారనే నమ్మకం నాకుంది" అని సభ్యుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు.

సొసైటీ తీసుకున్న కొన్ని నూతన నిర్ణయాలను ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మగారు సభ్యులకు, వారి హర్షధ్వానాల మధ్య వివరించారు. చనిపోయిన సభ్యుల కుటుంబాలకు సహాయంగా గతంలో రూ॥10,000/- చెల్లిస్తుండగా సెప్టెంబరు 16, 2018 నుండి దానిని రూ॥20,000/- కు పెంచాలని నిర్ణయించారని ఈ మొత్తాన్ని డిఎమ్ఆర్ఎఫ్ నుండి చెల్లిస్తారని తెలిపారు. సొసైటీ సభ్యుల పదవీ విరమణ సందర్భంలో రిటైర్డ్ మెంబర్స్ బెనిఫిట్ స్కీమ్ కింద ఇప్పటి వరకు రూ॥7500/- చెల్లిస్తుండగా (వరుసగా 10 సం॥లు సభ్యత్వం ఉండాలి) ప్రస్తుతం ఆ మొత్తాన్ని రూ॥10,000/-కు పెంచి, పూర్తయిన ప్రతి సంవత్సర సభ్యత్వానికి రూ.1,000/- చొప్పున 16-09-2018 నుండి అమలులోనికి వచ్చేటట్లు తీర్మానించారని వివరించారు. సిల్వర్ జూబ్లి గిఫ్ట్ స్కీము క్రింద వరుసగా 25 సం॥లు సొసైటీ సభ్యులుగా కొనసాగిన వారికి ప్రస్తుతం ఇస్తున్న రూ.7,500/-లను రూ.10,000/-లకు పెంచడం జరిగిందని ఈ మార్పు 1 ఏప్రిల్, 2018 నుండి అమలవుతుందని తెలిపారు. సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారిపై వడ్డీ భారాన్ని తగ్గించేందుకు లోన్లపై వడ్డీ రేటుని 1% తగ్గించాలని పాలకవర్గం నిర్ణయించిందని సభ్యుల హర్షధ్వానాల మధ్య తెలియచేశారు.

సొసైటీ కార్యదర్శి కా॥ కె.పి.శ్రీనివాసరావు వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. ఎస్‌బిఐఎస్‌యుహెచ్‌సి ప్రధాన కార్యదర్శిగారి సూచనలు, సలహాలతో ప్రతి సం॥ సభ్యులకు మరిన్ని సేవలు అందించగలుగుతున్నామన్నారు.

ఆదాయ వ్యయాలు, బ్యాలన్స్ షీట్‌తో సహావార్షిక నివేదికను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భముగా హెడ్ క్వార్టర్స్ ఆఫీస్ బేరర్స్, మాడ్యూల్ ఆఫీస్ బేరర్స్ మాట్లాడుతూ ఎస్‌బిఐ స్టాఫ్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ సేవలను కొనియాడారు, సొసైటీ అధ్యక్షులు, డైరక్టర్లు, ట్రెజరర్, స్టాఫ్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ క్రెడిట్ సొసైటీ ఇదే విధంగా మరిన్ని అభివృద్ధికరమైన పథకాలను అమలు చెయ్యాలని ఆకాంక్షించారు.

నగరం నలుమూలల నుండి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్‌లు, బ్రాంచీల నుండి హాజరైన సీనియర్, జూనియర్ సభ్యులతో సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. 25 సం॥ పూర్తి చేసుకున్న సభ్యులకు మన యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా సిల్వర్ జూబ్లీ గిఫ్ట్ చెక్కులను అందించారు. సొసైటీ ఉపాధ్యక్షులు కా॥ఉష వందన సమర్పణతో సభ ముగిసింది.



# సభలు-సమావేశాలు

## నల్గొండ రీజియన్ రీజనల్ కాన్ఫరెన్స్




నల్గొండ రీజియన్ రీజనల్ కాన్ఫరెన్స్ సెప్టెంబరు 02, 2018న నల్గొండ, సాగర్‌రోడ్డులోని ఇంద్రారెడ్డి గార్డెన్స్‌లో జరిగినది. అసోసియేట్ బ్యాంకుల విలీనం తరువాత నల్గొండలో ఏర్పాటు చేసిన ఈ రీజనల్ కాన్ఫరెన్స్ చాలా ప్రాముఖ్యత సంతరించుకుంది. నల్గొండ క్లాక్ టవర్ చేరువలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ప్రాంగణంలో యూనియన్ ప్రెసిడెంట్ కా॥రాధాకృష్ణన్, జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ మొక్కలను నాటిన అనంతరం సభ్యులు బైక్ ర్యాలీతో, ఊరేగింపుతో మన నాయకత్వానికి స్వాగతం పలికి సమావేశం ప్రాంగణానికి తోడ్కొనిరాగా మన యూనియన్ అధ్యక్షులు పతాక ఆవిష్కరణ చేశారు.

నల్గొండ మాడ్యూల్ వైస్‌ప్రెసిడెంట్ కా॥కె.ఎస్.నందన్ సమావేశానికి అధ్యక్షత వహించగా మన యూనియన్ ప్రెసిడెంట్ కా॥ఎన్.రాధాకృష్ణన్ గెస్ట్ ఆఫ్ హానర్‌గా మన ఫెడరేషన్ ప్రెసిడెంట్, మన యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ ముఖ్య అతిథిగా వేదిక నలంకరించారు. నల్గొండ మాడ్యూలు ఇన్‌ఛార్జి మరియు డిజిఎస్ హెడ్ క్వార్టర్స్ కా॥ఆర్.శ్రీరామ్, హెడ్ క్వార్టర్స్ డి.జి.ఎస్‌లు కా॥కె.శ్రీనివాస శర్మ, కా॥ఎల్.చంద్రశేఖర్, కా॥ఆర్.నరేంద్రకుమార్, ట్రెజరర్ కా॥శాండిల్య, హైదరాబాద్ మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ కా॥కె.వేణుగోపాల్, డిజిఎస్ కా॥ఎమ్.జనార్ధనాచారి, సికింద్రాబాద్ మాడ్యూలు డిజియస్ కా॥బి.సంజయ్‌సింగ్ చౌహాన్ మాడ్యూలు, ఎజిఎస్‌లు కా॥ఎమ్.వెంకటేశ్వర్లు, కా॥సి.హెచ్.శ్రీధర్ వేదిక నలంకరించారు.

అధ్యక్షోపన్యాసంలో కా॥నందన్ యూనియన్ మనకు కల్పించే రక్షణను, యూనియన్ పట్ల మన బాధ్యతలను తెలియచేస్తూ సభా కార్యక్రమాల్ని ప్రారంభించారు. మన యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ యూనియన్ ఆవిర్భావం నుండి ఎదుర్కొన్న కఠిన సమస్యలను, వాటిని ఎదుర్కొన్న తీరును, యూనియన్‌లో మనం ఎలా ఉండాలో సభ్యులకు వివరంగా తెలియచేశారు. అసోసియేట్ బ్యాంకుల విలీనం సమయంలో మెంబర్‌షిప్ చూపిన స్ఫూర్తిని, సుహృత్ భావాన్ని కొనియాడారు.

మన యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ యూనియన్‌లో అంకితభావంతో పనిచేయటం అనేది మనకే కాదు బ్యాంకులో భావితరానికి చెందిన కామ్రేడ్స్‌కి కూడా రక్షణ కవచంలా ఉంటుందని చెప్పారు. దేశ బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులు, ఉద్యోగులపై వాటి ప్రభావాలను వివరించారు. ఇంటర్ సర్కిల్ ట్రాన్స్‌ఫర్ల గురించి తీసుకుంటున్న చర్యలపై మెంబర్లకు అవగాహన కల్పించారు. యుఎఫ్‌బియు స్థాయిలో 11వ వేజ్ రివిజన్‌లో బ్యాంకు యాజమాన్యం అవలంబిస్తున్న తీరును వివరించారు. మెడికల్ ఇన్సూరెన్సు స్కీంలో కంటే ఇంప్రూవ్డ్ మెడికల్ రీయింబర్స్‌మెంట్ విధానంలో ఉన్న వెసులుబాటును, దానిలో చేయబోయే మార్పులను విపులంగా తెలిపారు. కెరీర్ ప్రోగ్రేషన్ మరియు ట్రాన్స్‌ఫర్ పాలసీలపై అవగాహన కల్పించారు. యూనియన్లో ప్రతీ మెంబరుకు సంపూర్ణ రక్షణ ఉంటుందని, సభ్యులు మంచి, చెడు చూడకుండా పనిచేసి ఇబ్బందుల్లో పడవద్దని, వర్క్ నాలెడ్జి ఎప్పటికప్పుడు పెంచుకొంటూ, ఏమైన సందేహాలుంటే నాయకత్వంతో సంప్రదించి చేయాలని తెలిపారు. ఏ కామ్రేడ్‌కు అన్యాయం జరిగినా సహించేది లేదని వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ పోరాడుతుందని హామీ ఇచ్చారు. అసోసియేట్ బ్యాంకుల విలీన సమయంలో కామ్రేడ్స్ ప్రదర్శించిన స్ఫూర్తిని ప్రత్యేకంగా కొనియాడుతూ ఈ యూనియన్‌పై సభ్యులు చూపిన ప్రేమాభిమానాలు తలచుకుంటే చాలా గర్వంగా ఉంటుందని పేర్కొన్నారు.

తరువాత జరిగిన డెలిగేట్ సెషన్‌లో మాడ్యూల్ ఇన్‌ఛార్జి, డిజిఎస్ కా॥ఆర్.శ్రీరామ్ లోకల్ సెక్రటరీలు వెలిబుచ్చిన సందేహాలకు సమాధానాలు, వారి బ్రాంచీలలో సమస్యలకు సరైన మార్గాలను సూచించారు. కొన్ని సమస్యలను లోకల్ సెక్రటరీలు బ్రాంచి లెవల్లోనే డీల్ చేయాలని, అలా కానప్పుడు ఆర్‌బిఒ/ఎఒ లెవల్లో టేకప్ చేయాలని సూచించారు. ఈ సమావేశం లోకల్ సెక్రటరీలు మరియు మెంబర్లలో నూతనోత్సాహం, పోరాట స్ఫూర్తిని నింపింది.



కష్టాలలో ఉన్న వారిని చూసి దుర్భలులు బాధపడతారు, ధీరులు సాయపడతారు.

## “న్యాయమైన వేతన ఒప్పందం కోసం ఎటువంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉండండి”

– కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మ



**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు సర్వసభ్య సమావేశం 09.09.2018 తేదీన గుంటూరు శుభం కన్వెన్షన్ హాల్ నందు అత్యంత ఆడంబరంగా జరిగినది.**

మన యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు, నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ సీనియర్ ఉపాధ్యక్షులు మరియు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ శాఖల కన్వీనర్ కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సమావేశానికి మన యూనియన్ అధ్యక్షులు కా॥యన్.రాధాక్రిష్ణన్‌గారు విశిష్ట అతిథిగా విచ్చేయగా, గుంటూరు మాడ్యూలు నలుమూలల నుండి విశేష సంఖ్యలో హాజరయిన సభ్యుల ఆనందోత్సాహాల మధ్య డప్పులు, తప్పట్ల మేళాలతో మన ప్రియతమ నాయకులను సమావేశ మందిరానికి సాదరంగా తోడ్కొని వెళ్ళారు.

ఈ సందర్భముగా మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారు మాట్లాడుతూ “ప్రభుత్వం మరియు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మొండి వైఖరి వీడి మనకు న్యాయసమ్మతమైన వేతన సవరణ ఒప్పందం జరిగే వరకు ప్రతి సభ్యుడు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇచ్చే పిలుపునందుకుని, పోరాటాలకు సిద్ధంగా ఉండండి” అని పిలుపునిచ్చారు.

“కేవలం 2 శాతం పెరుగుదల మాత్రమే ఇవ్వగలమని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ చెప్పడం ఉద్యోగులను అవమానించడమే. అందువల్లే మే 30 మరియు 31వ తేదీలలో యావత్తు బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు, అధికారులు సమ్మెలో వెళ్ళడం జరిగింది. సాధ్యమైనంతవరకు ఈ సమ్మెను నివారించాలని ఈ దేశపు చీఫ్ లేబర్ కమీషనర్ గారు చర్చల సందర్భములో ఎంతో చిత్తశుద్ధితో ప్రయత్నించినా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మొండి వైఖరి వల్ల అది సాధ్యపడలేదు. 2 శాతం పెరుగుదలను యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ మాత్రమే కాదు. సాక్షాత్తు చీఫ్ లేబర్ కమీషనర్ కూడా హర్షించలేదు. ఇటువంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి”. అని సభ్యుల నినాదాల మధ్య పేర్కొన్నారు. ఇంకొద్ది రోజులలో మన యూనియన్ స్వర్ణోత్సవాలను జరుపుకోబోతున్నది. యాదృచ్ఛికంగా, స్వర్ణోత్సవ సంవత్సరంలోనే ఇదే గుంటూరులో మనం మన యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించుకోబోతున్నాము. సాధారణంగా స్వర్ణోత్సవాలు ఎంతో సంబరంగా జరుపుకుంటాము. కానీ ఈ ఉత్సవాలు చరిత్రలో నిలిచిపోబోతున్నాయి. ఎన్నో ఉద్యమాలు చూసిన మన యూనియన్, ఎంతో ఘన చరిత్ర కలిగిన మన యూనియన్ వచ్చే జనరల్ బాడీ సమావేశంలో అమరావతి మరియు హైదరాబాద్ సర్కిల్స్‌కు రెండు వేరువేరు యూనియన్స్‌గా ఏర్పడబోతున్నది. ఈ సమయంలో మనందరం ఇంకెంతో బాధ్యతతో వ్యవహరించి మన యూనియన్ స్వర్ణోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించి గుంటూరు మాడ్యూలుకు, యూనియన్‌కు మంచి పేరుతేవడంలో కీలకపాత్ర వహించాలని కోరుకుంటున్నాను” అని పిలుపునిచ్చారు.

ఈ సందర్భముగా మన యూనియన్ అధ్యక్షులు కా॥యన్.రాధాక్రిష్ణన్ గారు మాట్లాడుతూ “మీ అందరి ఉత్సాహం చూస్తుంటే ఈ సమావేశం రాబోయే జనరల్ బాడీ సమావేశానికి సన్నాహక సమావేశంలా ఉంది. నాయకులకు మీరు చూపించే ఉత్సాహం, ఐక్యతలే కొండంత బలాన్ని ఇస్తాయి. నాయకత్వం మరింత ఉత్సాహంతో మరిన్ని సదుపాయాలు సభ్యులకు సాధించి పెట్టడానికి మీరు యూనియన్ పట్ల చూపించే ప్రేమాభిమానాలే కారణం. మెడికల్



బెనిఫిట్స్ (హాస్పటలైజేషన్ స్కీము)లో త్వరలో మన యూనియన్ సర్కిల్ యాజమాన్యంతో చర్చించి మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రయత్నిస్తున్నది. గత కొద్దిరోజులుగా మన ప్రధాన కార్యదర్శిగారు ఈ దిశగా అవిరళ కృషి సల్పుతున్నారు" అని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కా॥యల్.చంద్రశేఖర్, కా॥ఆర్.నరేంద్రకుమార్, ట్రెజరర్ కా॥ కె.ఎస్.శాండిల్య గుంటూరు మాడ్యూలు ఉపాధ్యక్షులు కా॥జి.విజయమోహన్, గుంటూరు మాడ్యూలు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥పి.ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥పి.వి.రావు కా॥శ్రీనివాసాచారి పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షులు కా॥ఎస్.అబ్దుల్ సలాం గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సొసైటీ పాలకవర్గం తీసుకున్న పలు నిర్ణయాలను సొసైటీ సర్వసభ్య సమావేశం మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## LESSONS FROM HDFC

### Widely-held shareholding is not the ideal solution

Last week's voting on a special resolution seeking the reappointment of a few directors at HDFC has turned the spotlight on the risk in programmed voting by custodians who act on behalf of foreign portfolio investors and depend entirely on the recommendations of a handful of proxy advisory firms based overseas. Two senior directors of HDFC, former Reserve Bank of India Governor Bimal Jalan and chartered accountant Bansi Mehta, who had offered themselves for reappointment, resigned just before the annual general meeting after two proxy firms asked investors to vote against them. The third, Deepak Parekh, barely managed to get the required votes. The need for this vote arose after the Securities and Exchange Board of India mandated in March this year that any director above the age of 75 seeking reappointment must do so via a special resolution. In company law, a special resolution requires 75 per cent of the votes cast in favour of the resolution.

The substance of the position taken by the proxy firms in the case of Mr. Jalan and Mr. Mehta - the age factor, record of attendance, etc — is hard to question. The guidelines of these firms, available publicly, are clear: They will generally vote for the election of directors unless certain conditions are not met. But there are several issues here that go beyond a standard template. The fact is that such advisory firms, operating from a distance, may not give due weight to local factors. For example, no one in India would argue that Mr. Parekh's continuing chairmanship of HDFC is a negative for the firm that he built. Also, one of the reasons why the proxy firms advised voting against Mr. Parekh was that he is on the board of several other companies. But HDFC is hardly run by Mr. Parekh on a day-to-day basis; so, to vote against him purely on technical grounds can be meaningless.

The question that has also arisen is whether these advisory firms should become regulated entities in India. But that can be a difficult solution as these entities cannot be forced to register with Sebi and are free to operate in other countries and give their opinion. Besides, foreign investors are not obliged to follow their view; they do so voluntarily. The underlying issue is one of shareholding. Many of the leading private banks are foreign-majority owned, yet they are considered Indian banks. Given the realities of the capital market, it is impossible to force Indianisation of their ownership. The larger issue is that the Reserve Bank of India should not have policies that encourage even more foreign ownership, which would be the inevitable result of insisting on diluting Indian bank promoter holding in favour of widely-held shareholding. While technically the dilution of promoter holding will result in more broad based shareholding, the fact that FIIS follow the lead of a couple of advisory firms means that some of them will vote in a coordinated fashion, as has happened with HDFC. This takes away the perceived advantage of broad based shareholding. Further, FIIs voting in such coordinated fashion would be operating outside of the 15 per cent voting cap on a single shareholder. As a result, the end result would be counter-productive.

Besides, after the experience with ICICI Bank, it cannot automatically be assumed that widely-held shareholding necessarily implies better corporate governance. The counter-argument could equally apply, that better governance might result if the controlling interest has greater 'skin in the game'. It is probably a good time to examine whether the ownership rules relating to private banks need to be changed or tweaked.

*Courtesy :* **Business Standard**

**మనసులో మాలిన్యం వున్న వ్యక్తి ఏనాటికీ పరిపూర్ణ ఆరోగ్యవంతుడు కాలేడు.**

# ప్రభుత్వ రంగ బ్యాంకుల ఏ.క్యూ.ఆర్.ఆచరణాత్మకం కాదు

రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పార్లమెంటరీ కమిటీకి సమర్పించిన నోట్‌కు (ఏ.ఎన్) ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రాచుర్యం లభించింది. ముఖ్యంగా బ్యాంకింక్ రంగంలో నిరర్థక ఆస్తుల గురించి ఆ నోట్‌లో వ్యక్తం చేసిన అభిప్రాయాల గురించి చాలామంది నిపుణులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఒక్క ప్రభుత్వరంగ బ్యాంకుల విషయంలోనే కాకుండా క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు, వాల్యుయేటర్లు, న్యాయశాస్త్ర నిపుణులు, ఆడిటర్లు, చార్టర్డ్ అకౌంటెంట్‌ల పాత్ర గురించి కూడా పరిశీలన జరగవలసి ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆర్థికవనరుల సమీకరణకు బ్యాంకింగ్ రంగం అత్యంత కీలకమైనది. మనదేశంలో బ్యాంకింగ్ రంగం స్వాతంత్ర్యానంతర కాలంలో ముఖ్యంగా 1991 నుంచి ఎన్నో మార్పులకు లోనవుతూ చాలా సంక్లిష్ట రూపాన్ని సంతరించుకుంది. ఆర్థిక వనరుల సమీకరణలో ప్రభుత్వరంగ బ్యాంకులు, పాత కొత్తతరాల ప్రయివేటు బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, సహకార బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీల మధ్య గట్టి పోటీ నెలకొని ఉంది. ఇంత విస్తృతమైన సంక్లిష్టమైన బ్యాంకింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షిస్తూ నియంత్రించడమన్నది రిజర్వ్‌బ్యాంక్‌కు పెద్ద సవాలని చెప్పక తప్పదు. దీనికి తోడు 22 ప్రధాన భాషలు, 720 మాండలికాలు కలిగిన సువిశాల దేశం కావడంతో మన దేశ బ్యాంకింగ్ రంగానికి కొన్ని ప్రత్యేక లక్షణాలు కూడా ఉన్నాయి.

అత్యంత ప్రధానమైన సామాజిక లక్ష్యాల సాధనకు కూడా కృషి చేస్తున్న భారతదేశ ప్రభుత్వ రంగ బ్యాంకులు మౌలిక వసతుల కల్పన, వ్యవసాయం, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక సంస్థల స్థాపన తదితర విషయాల్లో చాలా ప్రముఖ పాత్ర పోషిస్తూ వచ్చాయి. ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో చిక్కి సతమతమౌతున్న కాలంలో మన ప్రభుత్వరంగ బ్యాంకులు కీలక రంగాలకు అందించిన ఆర్థిక సహాయం మనదేశం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడంలో ప్రభుత్వానికి ఎంతగానో తోడ్పడింది. బ్యాంకింగ్ రంగాన్ని ప్రజా బాహుళ్యానికి చేరువ చేయడంలో, మారుమూల గ్రామాలకు కూడా బ్యాంకింగ్ శాఖలను విస్తరించడంలో, ప్రధానమంత్రి జనధన్ యోజన విజయవంతం కావడంలో ప్రయివేటు బ్యాంకులతో పోలిస్తే ప్రభుత్వరంగ బ్యాంకుల పాత్ర ఎన్నోరెట్లు ఎక్కువగా ఉందన్నది తిరుగులేని వాస్తవం. ఈ నేపథ్యంలో ప్రభుత్వరంగ బ్యాంకుల సామర్థ్యాన్ని పనివిధానాన్ని మదింపు వేయడానికి ప్రత్యేకమైన నిర్దిష్టమైన ప్రమాణాలను, ప్యారామీటర్లను రూపొందించకుండా ప్రయివేటు రంగ బ్యాంకుల కోసం ఉద్దేశించిన బాసెల్ నిబంధనలనే వాటికి కూడా వర్తింపచేయడం ఏ మాత్రం హేతుబద్ధంగా లేదు. ప్రభుత్వరంగ బ్యాంకులు నిర్వహిస్తున్న సామాజిక బాధ్యతలను విస్మరిస్తూ సాధారణీకరించబడిన కొలబద్దలనే వినియోగించి ప్రభుత్వరంగ బ్యాంకులు వ్యాధిగ్రస్తమయ్యాయని, బలహీనపడ్డాయని సూత్రీకరించడం పూర్తిగా అశాస్త్రీయమని చెప్పవచ్చు.

జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా బ్యాంకింగ్ రంగంలో నిరర్థక ఆస్తులు పెరిగిపోతున్న సందర్భంలో అందుకు గల కారణాలను సమగ్రంగా విశ్లేషించకుండా ప్రభుత్వరంగ బ్యాంకులను టార్గెట్ చేసి వాటి అసెట్ క్వాలిటీ రివ్యూ జరగాలని చెప్పడం ఒక గాయపడ్డ వ్యక్తికి గుండె ఎలా పనిచేస్తోందోనని తెలుసుకోడానికి ట్రెడ్‌మిల్ పరీక్షకు గురిచేసినట్లుంది. దీనివల్ల కొండనాలుకకు మందేస్తే అసలు నాలుక ఊడిపోయే పరిస్థితి తలెత్తినా ఆశ్చర్యపోనవసరం లేదు. మనదేశంలో 75శాతం బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న ప్రభుత్వరంగ బ్యాంకులను బహిరంగంగా నిందిస్తూ, అసమర్థ సంస్థలుగా ముద్రవేయడంలో బ్యాంకర్ల ఆత్మస్థైర్యం దెబ్బతినడమే కాకుండా, వాటిపట్ల ప్రజల విశ్వాసం కూడా దెబ్బతిని నకారాత్మక సెంటిమెంట్ బలపడితే దాని ప్రభావం పెట్టుబడుల మీద కూడా పడి దేశ ఆర్థికాభివృద్ధి రేటు మందగించే ప్రమాదం పొంచి ఉంది.

బ్యాంకింగ్ రంగంలో సంస్కరణల ఆవశ్యకతను అందరూ అంగీకరిస్తున్నారు. అయితే సంస్కరణల ప్రక్రియ దీర్ఘకాలం పాటు క్రమేణా కొనసాగవలసి ఉంది. నిరర్థక ఆస్తుల సమస్య అత్యంత తీవ్రంగా ఉన్న కొన్ని బ్యాంకులను మొదట ఎంపిక చేసి వాటిలో ప్రయోగాత్మకంగా కొన్ని దిద్దుబాటు చర్యలు చేపట్టి వాటి ఫలితాలను అధ్యయనం చేయవలసి ఉంది. అలాకాకుండా అసెట్ క్వాలిటీ రివ్యూల పేరుతో ప్రభుత్వరంగ బ్యాంకులను బలహీనపరచడం ఏ మాత్రం ఆచరణాత్మక విధానం కాదు.

**తప్పుల్ని పదేపదే క్షమించడం మరో పెద్ద తప్పుకు దారితీస్తుంది.**

# TACKLING FRAUDS IN ELECTRONIC BANKING

**Recourse is available based on whether the fault lies at your end or with the bank**

The thrust on electronic transactions, post-demonetisation, has seen the RBI alerting customers to frauds in such transactions and recourse available to them, through its "Jaankar Baniye, Satark Rahiye" campaign. Electronic transactions can be online, such as internet banking, mobile banking or pre-paid instruments, for which the payment instrument (card) is not needed. They can also be in the form of ATM or point-of sale transactions that require the card. Here's what you should know:

**Zero or limited liability**

Unfortunately, if you get entangled in a fraudulent electronic transaction, you have zero or no liability in case the negligence or deficiency is on the part of the bank. This is irrespective of whether you report the fraud to the bank or not. You have a right to get back the money you lost entirely, come what may.

However, if the fraud occurred due to your negligence, you will have to bear the entire loss until you report the matter to the bank. Once you report it, the bank must take remedial action immediately. If it doesn't and the fraud continues, the bank will become liable to compensate you for the loss occurred after reporting the matter to it.

**Time is of essence**

When there is no deficiency on either your part or on the part of the bank, but the fraud has happened because of a breach elsewhere in the system, the time you take to notify it to the bank becomes crucial in deciding how much of the loss will be made good. In case you report it within three working days, the entire loss will be made good. If you report it within four to seven working days, you will have to bear a maximum of ₹5,000-25,000 depending on the nature of the transaction. The remaining amount will be made good to you.

If there is a delay beyond seven days, what you must bear and what the bank should, will be decided by your bank internally.

**Duties of the bank**

With the RBI setting strict time-lines and clearly drawing your rights and responsibilities in case of a fraudulent transaction, it helps to know what the duties of the bank, in this regard, are.

As per RBI circular on customer protection issued in July 2017, while email alerts are not mandatory, banks must ask their customers to register for SMS alerts and these alerts are required to be mandatorily sent to them.

Moreover, banks must also enable customers to instantly reply to the SMS and e-mail alerts to notify objections to the transaction immediately.

Besides, a direct link for lodging the complaints, with specific option to report unauthorised electronic transactions, must be provided by banks on the home page of their websites.

Also, an immediate/auto response should be sent to the customer, acknowledging the complaint along with the registered complaint number.

Once you inform the bank of the fraud, the bank has a duty to credit the amount involved to your account within ten days.

By all means, the bank should resolve the complaint within 90 days from the date of receipt.

In case you find that your bank/branch is not adhering to these rules or you have any difficulty in resolving the issue at the level of the individual bank, you can approach the banking ombudsman.

- Reported within 3 days - full loss made good.
- Reported within 4-7 days - ₹5,000-25,000 borne by customer.
- Reported beyond 7 days - based on bank's policy.

*Courtesy :* **Business Line**

## FASCINATING FACTS

- Small dogs usually live longer than larger breeds
- Cats can jump up to 7 times their tail length
- China manufacturers 70% of the worlds toys
- The Great Wall of China is approximately 6,430 Km long (3,995 miles)
- Paper originated from China
- Tree hugging is forbidden in china
- Instant coffee was invented in 1901
- The human body of a 70 kg person contains 0.2mg of gold
- Rice is the staple food for 50% of the worlds population
- Pearls melt in vinegar
- A hard boiled eggs spin (uncooked or soft boiled don't)
- There is no butter in buttermilk.

## e-CIRCULARS ISSUED DURING AUGUST - 2018

CAMPAIGN: "MSME REINVENTED" FOR ON BOARDING NEW CUSTOMERS FROM 01ST AUGUST ' 2018 TO 31ST OCTOBER (3 MONTHS)
NBG/SMEBU-TRADERS BO/16/2018 - 19 DATED 01/08/18

AGRI BUSINESS: MASTER CIRCULAR "AGRI GOLD LOAN SCHEME" UPDATED UPTO 01.07.2018
NBG/ABU/PDM-AGRI - G/23/2018 - 19 DATED 01/08/18

"YONO" (PROJECT LOTUS INITIATIVE) ONLINE MARKET PLACE-INTRODUCTION OF TRAIN TICKET BOOKING FEATURE INTEGRATION OF IRCTC
R&DB/DB&NB-YONO/16/2018 - 19 DATED 01/08/18

STAFF: MISCELLANEOUS, PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF AUGUST, SEPTEMBER & OCTOBER 2018
CDO/P&HRD-IR/30/2018 - 19 DATED 02/08/18

RBI NOTIFICATION: MASTER DIRECTIONS ON RELIEF/SAVINGS BONDS
NBG/GAD-RBI BONDS/15/2018 - 19 DATED 02/08/18

REVISION IN SB ACCOUNT OPENING FORM
NBG/PBU/LIMA-SB/9/2018 - 19 DATED 03/08/18

REHBU: HOME LOANS : PROJECT COST
NBG/RE,H&HD-HL/20/2018 - 19 DATED 04/08/18

SCHEME FOR ONE TIME SETTLEMENT OF NPA AND AUCA: "RINN SAMADHAN 18-19"
CCO/CPPD-ADV/50/2018 - 19 DATED 08/08/18

REPORTING OF FRAUDS CONSTITUTION OF FRAUD IDENTIFICATION COMMITTEE FOR IDENTIFYING THE CASE AS FRAUD
R&DB/FMD-FRAUD/1/2018 - 19 DATED 08/08/18

SOP-HOME LOAN INTEREST CERTIFICATE
NBG/RE,H&HD-HL/19/2018 - 19 DATED 09/08/18

WAIVER OF (I) CASH HANDLING CHARGES (II) CASH PICK UP CHARGES (EXCLUDING AGENCY CHARGES)
NBG/TBU-LTP/13/2018 - 19 DATED 09/08/18

POLICY ON FRAUD RISK MANAGEMENT
R&DB/FMD-FRAUD/2/2018 - 19 DATED 10/08/18

RELIEF MEASURES BY BANKS IN AREAS AFFECTED BY NATURAL CALAMITIES
CCO/CPPD-ADV/52/2018 - 19 DATED 10/08/18

PROJECT LOTUS: DIGITIZATION OF SAVINGS ACCOUNT OPENING PROCESS - REVISED KYC GUIDELINES
R&DB/DB&NB-YONO/17/2018 - 19 DATED 10/08/18

HINDI DIVAS AVAM HINDI PAKHWADE KA AYOJAN
CDO/OLD-PRATIYOGITA/2/2018 - 19 DATED 13/08/18

LOAN AGAINST BANK'S TIME DEPOSITS : LOAN TO THIRD PARTIES AGAINST FIXED DEPOSITS IN THE NAME OF INDIVIDUAL CUSTOMERS
NBG/PBU/PL-TDRLOANS/29/2018 - 19 DATED 16/08/18

PERSONAL BANKING: CAR LOAN FESTIVE SEASON CONCESSION PROCESSING FEE
NBG/PBU/AL-AUTOLOAN/19/2018 - 19 DATED 18/08/18

PERSONAL BANKING: AUTO LOANS FESTIVE SEASON CONCESSION MODIFICATION IN INTEREST RATE TO SALARIED CUSTOMERS WITH US FOR LOAN AMOUNT OF RS. 4 LACS AND BELOW AND INTEREST RATE TO NON-SALARIED CUSTOMERS
NBG/PBU/AL-AUTOLOAN/18/2018 - 19 DATED 18/08/18

CHANGES IN COUNTERFEIT CURRENCY REPORTING PORTAL
NBG/AGNYBKG-CC/9/2018 - 19 DATED 20/08/18

LOAN AGAINST TIME DEPOSITS REVIEW IN RATE OF INTEREST
R&DB/PBU/CD&e-COM-PL/3/2018 - 19 DATED 20/08/18

REHBU: SPECIAL HOME LOAN CAMPAIGN WITH SBI CARD 'TOGETHER WE CAN'
NBG/RE,H&HD-HL CAMPA/21/2018 - 19 DATED 21/08/18

PBBU: AUTO LOAN DISBURSEMENT OF AUTO LOAN PROCEEDS TO DEALER'S ACCOUNT DEALER'S DATA TO FLOW FROM LOS TO CBS
NBG/PBU/AL-AUTOLOAN/20/2018 - 19 DATED 21/08/18

PERSONAL BANKING: AUTO LOANS INTRODUCTION OF FIXED INTEREST RATE W. E. F. 25.08.2018
DATED 21/08/18

MASTER CIRCULAR: LEAD BANK SCHEME
RABG/LB&RSETI-LB/2/2018 - 19 DATED 23/08/18

PERSONAL BANKING: AUTO LOANS NEW PRODUCT CODES W.E.F.25.08.2018.
NBG/PBU/AL-AUTOLOAN/23/2018 - 19 DATED 27/08/18

EDUCATION LOANS FOR STUDIES ABROAD : PAYMENT FOR SOURCING OF LEADS THROUGH EXTERNAL AGENCIES
NBG/PBU/PL-EDUCATION/32/2018 - 19 DATED 28/08/18

BUSINESS CORRESPONDENT (BC) CHANNEL MULTIPLE SETTLEMENT ACCOUNT FOR BCS
NBG/FIMF/BC/CSP/8/2018 - 19 DATED 30/08/18

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.